మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివ్యను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర.

- బండ్లగూడ, జనవరి 24

చట్ట సభలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

హిమాయత్‌నగర్, జనవరి 24: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్రాములు డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని సంఘం కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ శత జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం హర్షణీయమన్నారు. బీసీలకు రావాల్సిన రాజ్యాంగపరమైన హక్కులను కల్పించకుండా మోదీ ప్రభుత్వం అణిచివేస్తుందని ఆరోపించారు. దేశంలో కుల గణనను చేపట్టి సామాజిక, ఆర్థిక, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి, వారి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌ల వసూళ్లకు చర్యలు

ఫిబ్రవరి 29 వరకు అవకాశం

జూబ్లీహిల్స్, జనవరి 24 : ట్రేడ్ లైసెన్సుల వసూళ్లపై బల్దియా దృష్టి సారించింది. యూసుఫ్‌గూడ సర్కిల్ పరిధిలో ట్రేడ్ లైసెన్సుల వసూళ్లకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జీహెచ్ఎంసీ-19వ సర్కిల్‌లోని యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, బోరబండ, వెంగళరావునగర్, ఎర్రగడ్డ డివిజన్‌లలో వ్యాపారులు పెండింగ్ ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించాలని, కొత్తగా వ్యాపారాలు ప్రారంభించిన వారు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ట్రేడ్ లైసెన్స్‌ల బకాయిలను వసూలు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో కొత్త లైసెన్స్‌ల తోపాటు రెన్యువల్ లైసెన్సులకు సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో చెల్లించాలి..

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 2600 నుంచి 2700 మంది వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌ల ఫీజులు చెల్లించాల్సి ఉన్నది. ట్రేడ్ లైసెన్స్‌లను ఆన్‌లైన్‌లో చెల్లించి రెన్యువల్ చేసుకోవాలి. జీహెచ్ఎంసీ ఆన్‌లైన్ పోర్టల్ www.ghmc.gov.in లో ట్రేడ్ ఫీజులు చెల్లించి లైసెన్స్‌లు క్రమబద్ధీకరించుకోవాలి. ఈ ఏడాది ట్రేడ్ లైసెన్స్ చెల్లించాల్సిన గడువులోపు ఫీజులు చెల్లించని వారికి నోటీసులు జారీ చేస్తాం.

- విజయ్‌కుమార్, లైసెన్స్ అధికారి, యూసుఫ్‌గూడ

యూసుఫ్‌గూడలో వ్యాపారులకు ఆన్‌లైన్ ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ అందజేస్తున్న జీహెచ్ఎంసీ లైసెన్స్ అధికారులు(ఫైల్)

ఫిబ్రవరి 29 వరకు అవకాశం..

ట్రేడ్ లైసెన్స్‌ల వసూలుకు జీహెచ్ఎంసీ అధికారులు కార్యాచరణ చేపట్టనున్నారు. ఈ ఏడాది ట్రేడ్ లైసెన్స్ ఫీజుల చెల్లింపులకు మరో నెల గడువుండటంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి 29 వరకు ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించేందుకు అవకాశం ఉండటంతో అధికారులు వ్యాపార, వాణిజ్య వర్గాలకు అవగాహన కల్పిస్తున్నారు. ట్రేడ్ లైసెన్స్‌లు చెల్లించి క్లియరెన్స్ తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

సదస్సు అనంతరం విద్యార్థులతో అసోసియేట్ డీన్ ప్రశాంత్‌కుమార్ తదితరులు

ఉద్యాన పంటలతోనే ఉపాధి

అసోసియేట్ డీన్ ప్రశాంత్‌కుమార్

వ్యవసాయ యూనివర్సిటీ, జనవరి 24 : ఉద్యాన పంటలతోనే అనేక ఉపాధి మార్గాలున్నాయని కొండాలక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ కళాశాల అసోసియేషన్ డీన్ డా.ప్రశాంత్‌కుమార్ అన్నారు. బుధవారం ఎస్సీ సబ్‌ప్లాన్ ద్వారా పలువురి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యానశాఖను మరింత పటిష్టం చేయాలని సూచించారు. అందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే ఉద్యాన పంటల సాగుతోపాటు మార్కెటింగ్, ఎగుమతులు, ప్రత్యక్ష, పరోక్షంగా లక్షలాది మంది రైతులకు, యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇప్పటికే ఇక్కడ విద్య పూర్తి చేసిన వారు ఆయా గ్రామాల్లో నీరు అధికంగా వాడే పంటలకు బదులుగా ఉద్యాన పంటలు, ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు తదితర తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించి ఉపాధి పొందుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద శిక్షణకు వచ్చిన దాదాపు 80 మందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేజ్ ప్రొ. డా. కళాధర్‌బాబు, శ్రీనివాసులు, శివ, అశ్వినికుమార్, నాగహర్షిత, నిరోష, సంతోషిని, శ్రీరాములు, తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు.

సీడీఎఫ్‌డీని సందర్శించిన విద్యార్థులు

సిటీబ్యూరో, జనవరి 24(నమస్తే తెలంగాణ): సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్‌ను పలు కళాశాల విద్యార్థులు సందర్శించారు. బుధవారం నారాయణగూడలోని ఆర్‌బీవీఆర్ కాలేజీ, బేగంపేట్‌లోని గీతాంజలి పాఠశాలల విద్యార్థులు పర్యటించారు. సీడీఎఫ్‌డీ ప్రాంగణంలో ఉన్న ల్యాబోరేటరీలు, జరిగే పరిశోధనలు, బయోటెక్నాలజీ రంగంలో ఉన్న అవకాశాలు, వృత్తి నైపుణ్యాలపై ఈ మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విద్యార్థి దశలో సైన్స్ రంగంపై అవగాహన, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా సందర్శనకు అనుమతినిస్తున్నట్లుగా సీడీఎఫ్‌డీ వర్గాలు పేర్కొన్నాయి.

విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకోవాలి

మహవీర్ కళాశాలలో నిర్వహించిన కృత్రిమ మేధ వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధ్యాపక బృందం, విద్యార్థులు

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 24: విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీలను ఉపయోగించుకుంటూ విజ్ఞానవంతులుగా ఎదగాలని మహవీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషాశ్రీ అన్నారు. బుధవారం కళాశాలలో సీఎస్ఈ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కృత్రిమ మేధపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు మారుతున్న కాలానికి గుణంగా టెక్నాలజీలో కృత్రిమ మేధ ఉపయోగాలకు సంబంధించిన ప్రాజెక్టులు ఫైతాన్, ముఖ్య గుర్తింపు డీప్ లర్నింగ్ వంటి నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్.రవికిరణ్, స్వప్న, డాక్టర్ నందగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నేషనల్ గర్ల్ చైల్డ్ డే

జూబ్లీహిల్స్, జనవరి 24 : నేషనల్ గర్ల్ చైల్డ్ డే పురస్కరించుకుని బుధవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలికల విద్య, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

అయోధ్య శ్రీరాముడి పాటల ఆవిష్కరణ

పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించి అయోధ్య శ్రీరాముడి ప్రత్యేక పాటల సీడీని లక్డీకాపూల్‌లోని హోటల్ సెంట్రల్ కోర్ట్‌లో బుధవారం ఆ సంస్థ చైర్మన్ మల్కా కొమురయ్య పల్లవి గ్రూప్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ సీఈవో మల్కా యశస్విత్‌తో కలిసి ఆవిష్కరించారు.

- ఖైరతాబాద్, జనవరి 24

27, 28న స్వాన్ -ది ఫ్యాషన్ ఫెయిర్

బంజారాహిల్స్, జనవరి 24 : దేశంలోని ప్రముఖ డిజైనర్లు రూపొందించిన వస్త్రాలు, ఆభరణాలను నగర వాసులకు అందించేందుకు ఈ నెల 27, 28 తేదీల్లో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్(ఎఫ్ఎన్‌సీసీ)లో 'స్వాన్ -ది ఫ్యాషన్ ఫెయిర్' ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు. బుధవారం బంజారాహిల్స్ రోడ్ నం.10లోని మార్క్స్ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో టాలీవుడ్ హీరోయిన్ రాశీసింగ్‌తోపాటు మోడల్స్ విభిన్నమైన వస్త్రాలు ధరించి సందడి చేశారు. అనంతరం ఎగ్జిబిషన్‌కు సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. సుమారు 50మందికి పైగా డిజైనర్లు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారని నిర్వాహకులు స్వాతి వేముల, అంజలీరెడ్డి కొండపల్లి తెలిపారు.

స్వాన్- ది ఫ్యాషన్ ఫెయిర్ ఎగ్జిబిషన్ బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న టాలీవుడ్ హీరోయిన్ రాశీసింగ్, తదితరులు

'15 నిమిషాలు పోలీసులను తొలగించండి' పుస్తకావిష్కరణ

పార్టీలు విద్వేషపూరిత వ్యాఖ్యలు మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్నాయని, అలాంటి వ్యాఖ్యల ఇతివృత్తమే '15 నిమిషాలు పోలీసులను తొలగించండి' పుస్తకమని వక్తలు అన్నారు. రచయిత షేక్ సాలేహ్ రచించిన ఈ పుస్తకాన్ని బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ముఖ్య అతిథులుగా హాజరైన తెహ్రిక్ ముస్లిం షాబాన్ సంస్థ అధ్యక్షుడు ముస్తాక్ మాలిక్, ఉపాధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హక్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎండీ మన్నన్, నగర కార్యదర్శి ఈ. నరసింహతో కలిసి ఆవిష్కరించారు.

- ఖైరతాబాద్, జనవరి 24

మహవీర్ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

మహవీర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. దూత్ ట్రాన్స్‌మిషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన ప్లేస్‌మెంట్‌లో బీటెక్, డిప్లొమాలో 51 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషాశ్రీ, కళాశాల సెక్రటరీ సంరెడ్డి సురేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ సంరెడ్డి ధనుంజయ్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ నందగోపాల్‌రెడ్డి, మృదుల, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

- మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 24

■ క్యాలెండర్ ఆవిష్కరణ

వెంకటేశ్వర కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో రూపొందించిన డీఎన్ఆర్ ఫాలోవర్స్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, డివిజన్ అధ్యక్షుడు రాములు చౌహాన్, నేతలు బాబానాయక్, వెంకటస్వామి, నాగరాజు, జావెద్, ఆంథోనీ, అశోక్, కె.రాజు, రాజేశ్, శ్రీకాంత్, రాంజీ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

- బంజారాహిల్స్, జనవరి 24

అక్రమ పార్కింగ్‌లకు అడ్డాగా జీహెచ్ఎంసీ రోడ్డు

బంజారాహిల్స్, జనవరి 24 : ఫిలింనగర్ సమీపంలోని కొత్త చెరువు చుట్టూ లక్షలాది రూపాయల వ్యయంతో వేసిన రోడ్డును అక్రమ పార్కింగ్‌లకు ఉపయోగించుకుంటున్నారు. కొత్త చెరువు చుట్టూ అపరిశుభ్రమైన వాతావరణాన్ని తొలగించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంలో ఆరు నెలల కిందట సుమారు రూ.20లక్షలతో వీడీసీసీ రోడ్లను జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్మించారు. అయితే కొత్తగా వేసిన రోడ్డులో సుమారు 70శాతాన్ని లారీలు, ఇతర వాహనాల పార్కింగ్‌లకే ఉపయోగిస్తుండటంతో రోడ్డు కుంచించుకుపోయింది. దీనికి తోడు రోజుల తరబడి పార్కింగ్‌లు కొనసాగడంతో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రంగా మారింది. పుట్‌పాత్ ఆక్రమణలు, అక్రమ పార్కింగ్‌లో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి అక్రమ పార్కింగ్‌ను తొలగించి రోడ్డును పరిశుభ్రంగా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కొత్త చెరువు వద్ద అక్రమ పార్కింగ్‌లతో అపరిశుభ్రంగా మారిన రోడ్డు

ఐదేండ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం

శంషాబాద్ రూరల్, జనవరి 24 : ఐదేండ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని పెద్దషాపూర్ గ్రామ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని ఐదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని వివరించారు. పాలకవర్గం సభ్యులతో కలిసి గ్రామంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారి నుంచి గ్రామంలోని ప్రధాన రహదారుల్లో సీసీరోడ్లు వేశామన్నారు. సమావేశంలో ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, వార్డు సభ్యులు రాజు, ఉదయ్ గౌడ్, లక్ష్మణ్, వంశీలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

హిమాయత్‌నగర్,జనవరి24: పుట్‌పాత్‌పై గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన బుధవారం నారాయణగూడ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. అడ్మిన్ ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణగూడ పద్మశాలి భవన్ సమీపంలో ఉన్న పుట్‌పాత్‌పై గుర్తు తెలియని వ్యక్తి(50) అపస్మారక స్థితిలో పడి ఉన్నట్లు స్థానికులు గుర్తించి 100కు సమాచారం అందించగా.. ఘటనా స్థలానికి నారాయణగూడ పోలీసులు చేరుకుని 108కు సమాచారం అందించారు. వైద్య సిబ్బంది పరీక్షించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడి ఒంటిపై నల్ల చొక్కా, నల్ల ఫ్యాంట్ ధరించి ఉన్నాడు. అనారోగ్య కారణంగానే మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానలోని మార్చురీకి తరలించారు. సంబంధికులు ఎవరైనా ఉంటే 040-27852579 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

జనార్ధన్‌బాడబస్తీలో పాడైన మ్యాన్‌హోల్‌ను పరిశీలిస్తున్న మహాలక్ష్మిరామన్‌గౌడ్

హిమాయత్‌నగర్, జనవరి 24: పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పరిష్కారం చేయాలని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్ అన్నారు. బుధవారం దత్తానగర్, జనార్దన్ బాడబస్తీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రం కూలిన ప్రహరి, పారిశుద్ధ్యం, సీవరేజ్ సమస్య, వీధి దీపాల మరమ్మతులు వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు మహాలక్ష్మి రామన్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించి ఆయా ప్రభుత్వ శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ఏఈ దివ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రగతినగర్‌లో అధికారుల పర్యటన

యూసుఫ్‌గూడ డివిజన్ ప్రగతినగర్‌లో బుధవారం బల్దియా అధికారులు పర్యటించారు. జీహెచ్ఎంసీ-19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఎస్లావత్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులు కాలనీలోని సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రోడ్లు, వీధిదీపాలు, శానిటేషన్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఏఎంఓహెచ్ డాక్టర్ రవి, డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు, శానిటరీ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్‌తోపాటు అన్ని విభాగాల అధికారులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు. *- జూబ్లీహిల్స్, జనవరి 24*

ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాల తొలగింపు

యూసుఫ్‌గూడలో ఫ్లెక్సీలు తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

యూసుఫ్‌గూడలో జెండా తోరణాలు తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

జూబ్లీహిల్స్, జనవరి 24 :యూసుఫ్‌గూడ సర్కిల్‌లో రోడ్లపై ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాల తొలగింపు పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. ఇటీవల రోడ్లపై వెలసిన జెండా తోరణాలతోపాటు ఫ్లెక్సీలు, బ్యానర్లతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం యూసుఫ్‌గూడ, రహ్మత్‌నగర్, వెంగళరావునగర్, బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లో పోలీసు అధికారులు, జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి పనులు చేపట్టారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పాదయాత్ర

ప్రగతినగర్‌కాలనీలో స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 24 : ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు బస్తీలు, కాలనీల్లో పాదయాత్రలు చేస్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని ప్రగతికాలనీలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ప్రధానంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధిదీపాలు తదితర సమస్యలను స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్ను శంకర్‌రెడ్డి, ధీరజ్‌యాదవ్, జాదవ్, రవీందర్, పండుయాదవ్, మధు, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ భాను, జలమండలి అధికారులు లోక్‌నాథ్, శ్రీకర్, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలి

హిమాయత్‌నగర్, జనవరి 24:రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి వాడవాడల్లో జాతీయ జెండాలను ఆవిష్కరణ చేయాలని దళిత బహుజనులకు పిలుపునిచ్చారు.

పాదుపు సంఘాలను సమర్థవంతంగా నడుపుకోవాలి

యూసీడీ ప్రాజెక్టు అధికారి ఆశా వెరోనికా

బంజారాహిల్స్, జనవరి 24: మహిళా పొదుపు సంఘాలను సమర్థవంతంగా నడుపుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావాలని జీహెచ్ఎంసీ సర్కిల్-18 యూసీడీ విభాగం ప్రాజెక్టు అధికారి ఆశా వెరోనికా సూచించారు. బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్ మహిళా సమాఖ్య అధ్వర్యంలో పొదుపు సంఘాలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆశా వెరోనికా మాట్లాడుతూ.. పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా అధిక మొత్తంలో రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ప్రేమ్‌నగర్ సమాఖ్య అధ్యక్షురాలు మధురవేణి, ఫీల్డ్ ఆఫీసర్ బావ్‌సింగ్, సునీత, అనిత, శారద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న యూసీడీ ప్రాజెక్టు అధికారి ఆశా వెరోనికా

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
Crl.P.NO. 6488 OF 2014

BETWEEN
Kolla Madhava Reddy S/o K. Gal Reddy, aged about 68 years, Occ: Business, M.D M/s K.M.R. Estates and Builders Pvt. Ltd., Khajaguda, R/o Plot No.38, Park View Enclave, Manovikasnagar, Bowenpally, Secunderabad.
.....Petitioner.
AND
The State of Telangana rep by its P.P High court through SHO, P.S Raidurgam, Ranga Reddy District. and others.
To,
2. Bandi Ganesh S/o Papaiah, aged about 33 years, Occ: Village Revenue Officer, Gachibowli village, Serilingampally Mandal, Ranga Reddy District. R/o H.No.3-40, Ibrahimbagh, Gachibowli village, Serilingampally Mandal, Ranga Reddy District
...Respondent

Please take notice that the Petitioner filed Crl.P.NO. 6488 of 2014 to Quash the proceedings in C.C.No.42 of 2013, on the file of the Principal Junior Civil Judge cum Judicial I class Magistrate (Land Grabbing Act) Ranga Reddy District at L.B.Nagar in Crime no.283 of 2013 of P.S Raidurgam Ranga Reddy District. It is hereby put to notice that the above said Crl.P No.6488 of 2014 will be posted on 29-1-2024 and you are required to appear either in person or through an Advocate on that day if you choose to contest the matter.

Sd/- **M/S.SRINIVAS VELAGAPUDI** (5827)
Advocate
H.No.8-2-268/C/10, Arora Colony, Road No.3, Banjara Hills, Hyderabad- 34. Cell: **9848996008**

ప్రగతినగర్‌లో అధికారుల పర్యటన

ప్రొటోకాల్ పాటించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం

శంషాబాద్ రూరల్, జనవరి 24 : ప్రొటోకాల్ పాటించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని మండల కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా విమర్శించారు. బుధవారం శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రొటోకాల్ పాటించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమవుతున్నారని వివరించారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలో జరిగిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వకుండానే ఏర్పాటు చేశారు. సమాచారం లేదని అడిగిన ప్రజాప్రతినిధులకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన తహసీల్దార్ నాగమణిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తహసీల్దార్ నాగమణి తనకు ఇష్టం వచ్చిన విధంగా కేవలం 15 నిమిషాల్లో సమావేశం ముగించి లబ్ధిదారులను, ప్రజాప్రతినిధులను అగౌరవపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు తహసీల్దార్ ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడానికి 15 రోజులు సమయం తీసుకుంటూ విద్యార్థులకు, వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. తహసీల్దార్ తీరు మార్చుకోవాలని, లేనిచో జిల్లా కలెక్టర్‌తోపాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సమావేశంలో వార్డు సభ్యులు ఆర్.వంశీ, పీ.రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మండల కోఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా

వెడ్డింగ్ ప్రత్యేకం
సాంప్రదాయ & జీవనశైలి
నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
ప్రదర్శన సహిత అమ్మకం
భారతదేశంలోని 100+ మాస్టర్ నేవర్స్ & ఉత్తమ డిజైనర్లు
చివరి 4 రోజులు
సమయం: ఉ.